# కోవిడ్-19 టీకాలు:
# తరచూ అడిగే ప్రశ్నలు

### కోవిడ్-19 కు టీకాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?

టీకాలు తీసుకోవడం వల్ల మీకు కోవిడ్-19 రాకుండా నిరోధించగలదు మరియు మీ కుటుంబం, సముదాయాన్ని కూడా అనారోగ్యం నుండి కాపాడగలదు. కోవిడ్-19 సంక్షోభాన్ని ఆపడానికి మరియు మన సమాజం తిరిగి సాధారణం కావడానికి టీకాలు తీసుకోవడం అనేది చాలా ముఖ్యం.

### ప్రస్తుతం అందుబాటులో ఉన్న కోవిడ్-19 టీకాలు ఏమిటి?

ప్రస్తుతం, రెండు ఆమోదించబడిన టీకాలు ఉన్నాయి:
- **ఫైజర్ బయాన్‌టెక్ (Pfizer BioNTech) కోవిడ్-19 టీకా**
- **మోడర్నా (Moderna) కోవిడ్-19 టీకా**

ఈ రెండు టీకాలు చాలా ప్రభావవంతంగా ఉన్నాయి మరియు అవి ప్రజలకు సురక్షితం అని నిర్ధారించడానికి అధ్యయనాలు మరియు పరిశోధనలు జరుపబడ్డాయి.

### టీకాలు ఎవరు తీసుకోవాలి?

16 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవాళ్లు ఫైజర్ బయాన్‌టెక్ టీకా తీసుకోవచ్చు మరియు 18 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవాళ్లు మోడర్నా టీకా తీసుకోవచ్చు.

### నేను టీకా ఎప్పుడు తీసుకోవచ్చు?

టీకాల కోసం మైనే (Maine) దశలవారీ విధానాన్ని ఉపయోగిస్తుంది. ప్రస్తుతం, మనం మొదటి దశలో ఉన్నాము. ఈ దశలో, ఆరోగ్య సంరక్షణ వర్కర్లకు, అత్యవసర ప్రతిస్పందకులకు, నివాస సదుపాయాలలో సహాయపడే వారికి మరియు 70 సంవత్సరాల వయసు దాటిన వారికి టీకాలు ఇవ్వబడుతున్నాయి. 65 నుండి 69 సంవత్సరాల వయసు వారికి మరియు అధిక-ప్రమాదావకాశంగల వైద్య పరిస్థితులు ఉన్న వయోజనులకు తర్వాతి దశలో టీకాలు ఇవ్వబడతాయి.
సాధారణ ప్రజలకు టీకాలు 2021 వేసవిలో అందుబాటులో ఉండవచ్చు.

### టీకా ఎలా ఇవ్వబడుతుంది?

రెండు టీకాలు కూడా మీకు కండరంలోకి ఇంజక్షను ద్వారా ఇవ్వబడతాయి మరియు రెండు మోతాదులు అవసరం. ఫైజర్ బయాన్‌టెక్ టీకా మోతాదులు రెండు వారాల విరామంతో ఇవ్వబడతాయి. మోడర్నా టీకా మోతాదులు ఒక నెల విరామంతో ఇవ్వబడతాయి.

**కోవిడ్-19 టీకా గురించి మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా?**
**మీ ప్రశ్నలను దీనికి ఇమెయిల్ చేయండి C19vaccine.MECDC@maine.gov**

మైనే (Maine) CDC నుండి సమాచారం స్వీకరించబడింది: https://www.maine.gov/covid19/vaccines/public-faq

MAINE IMMIGRANTS' RIGHTS COALITION

**టీకా తీసుకోవడానికి ముందు నాకు టీకా ఇచ్చేవారికి నేను ఏమి చెప్పాలి?**

మీరు మీ టికా ఇచ్చేవారికి మీకున్న ఏవైనా వైద్య పరిస్థితులను గురించి చెప్పాలి మరియు ఒకవేళ మీకు ఈ కింద చెప్పబడినవి ఉంటే కూడా చెప్పాలి:

- ఏవైనా అలర్జీలు ఉంటే
- జ్వరం ఉంటే
- రక్తస్రావ వ్యాధి లేదా రక్తాన్ని పల్చబరిచే ఔషధం తీసుకుంటుంటే
- మీకు రోగనిరోధకశక్తి లేకుంటే లేదా మీ రోగనిరోధక వ్యవస్థను ప్రభావితంచేసే ఔషధాలు తీసుకుంటుంటే
- మీరు గర్భవతి అయితే లేదా గర్భం ధరించాలని యోచిస్తుంటే
- బిడ్డకు రొమ్ముపాలు ఇస్తుంటే
- మరొక కోవిడ్-19 టీకా తీసుకొని ఉంటే

**ఏవైనా పార్శ్వప్రభావాలు ఉన్నాయా? అవి నాకు కలిగితే నేను ఏమి చేయాలి?**

టీకా వలన మీకు కొన్ని స్వల్ప పార్శ్వప్రభావాలు కలుగవచ్చు. ఇది ఒక సాధారణ ప్రతిక్రియ మరియు అవి కొద్ది రోజుల తర్వాత కనిపించకుండా పోతాయి. పార్శ్వప్రభావాలు కోవిడ్-19 లక్షణాల లాగా ఉండవచ్చు (కండరాల నొప్పి, తలనొప్పి మరియు వణుకు) మరియు రెండవ మోతాదు తర్వాత కలిగే అవకాశం ఎక్కువ. తీవ్రమైన పార్శ్వప్రభావాలు కలిగే అవకాశం చాలా తక్కువ.

**నేను గర్భంతో ఉంటే లేదా రొమ్ముపాలు ఇస్తుంటే టీకా తీసుకోవచ్చా?**

మీరు మీ వికల్పాలను మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాత లేదా సముదాయ ఆరోగ్య కార్యకర్తతో చర్చించాలి.

**నాకు ఇంతకుముందే కోవిడ్-19 వచ్చింది, ఐనప్పటికీ నేను టీకా తీసుకోవాలా?**

మీకు ఇంతకుముందే కోవిడ్-19 వచ్చినప్పటికీ, మీరు టీకా తీసుకోవాలని సిఫారసు చేయబడింది. మీరు కోవిడ్-19 నుండి కోలుకున్న తర్వాత ఏ సమయంలోనైనా టీకా తీసుకోవచ్చు.

**నాకు ప్రస్తుతం ఒక వైద్య పరిస్థితి ఉంది, నాకు టీకా సురక్షితమేనా?** మీకు టీకా సరైనదా అని నిర్ణయించుకోవడానికి మీకున్న ఏవైనా పరిస్థితులు లేదా ఆందోళనలను మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాత లేదా సముదాయ ఆరోగ్య కార్యకర్తతో చర్చించాలి.

**టీకా వలన నాకు కోవిడ్-19 వస్తుందా?**

లేదు, టీకా వలన మీకు కోవిడ్-19 రాదు.

**కోవిడ్-19 టీకా గురించి మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా?**
**మీ ప్రశ్నలను దీనికి ఇమెయిల్ చేయండి C19vaccine.MECDC@maine.gov**

### టీకాలలో ఏమి ఉంటుంది?

రెండు టీకాలలో గుడ్లు, నిల్వచేసే పదార్థాలు లేదా లేటెక్స్ **ఉండవు**.ఇందులో ఉండే పదార్థాల లిస్టును మీరు ఇక్కడ చూడవచ్చు:

- ఫైజర్ బయాన్‌టెక్ టీకా: https://www.fda.gov/media/144414/download
- మోడర్నా టీకా: https://www.fda.gov/media/144638/download

### టీకాల రెండు మోతాదులు ఒకే తయారీదారు నుండి రావాలా?

అవును. టీకా మొదటి మరియు రెండవ మోతాదులు **తప్పక** ఒకే తయారీదారునివై (ఫైజర్ లేదా మోడర్నా) ఉండాలి. మీరు ఒక్కొక్కరి నుండి ఒక్కొక్కటి **తీసుకోలేరు**.

### నేను రెండు మోతాదులు తీసుకున్న తర్వాత కూడా, ఇంకా నేను ముఖానికి మాస్కు ధరించాలా మరియు సామాజిక దూరం పాటించాలా?

అవును, మీరు టీకా తీసుకున్నప్పటికీ ముఖానికి మాస్కు ధరించడం కొనసాగించాలి మరియు ఇతరులకు సన్నిహితంగా ఉండకూడదు. వ్యక్తులు కోవిడ్-19 భద్రతా నియమాలు పాటించడం ఆపివేయాలని అనడానికి మైనే (Maine) CDC కి ఇంకా తగినంత సమాచారం లేదు.

## కోవిడ్-19 టీకా గురించి మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా?

## మీ ప్రశ్నలను దీనికి ఇమెయిల్ చేయండి

**C19vaccine.MECDC@maine.gov**